
ప్రజాశక్తి

ఆదివారం 2 జులై 2023 8 పేజీలు



తిరుపతి



చిత్తూరు

సమస్యల పరిష్కార వేదిక 'జగనన్న సురక్ష'



సమస్యలు వింటున్న కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి

ప్రజల చెంతనే సమస్యలు పరిష్కరిస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి - బాలాయపల్లి

'ప్రజల చెంతనే సమస్యలు పరిష్కరించేందుకు స్వయంగా మీ దగ్గరకు వచ్చాను' అని కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి అన్నారు. 'జగనన్న సురక్ష' గ్రామసభకు శనివారం ఆయన హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల వద్దకు తనను పంపించింది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని, అర్హత ఉండి ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్నవారికి లబ్ది చేకూర్చేందుకే జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపుల్లో ఎలాంటి ఫీజు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికేట్లు అందజేయనున్నట్లు చెప్పారు. సచివాలయం పరిధిలో అమ్మఒడికి ఎంతమంది విద్యార్థులు

2లో

మున్నూరు తిరుపతి జిల్లానా..నెల్లూరా..!



ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లాలను పునర్విభజన చేసి ఏడాది దాటిపోయింది. అయితే బాలాయపల్లి మండలంలో ఉన్న అధికారులకు మాత్రం మన్నూరు గ్రామం నెల్లూరు జిల్లాలోనే ఉన్నట్టు ఫ్లెక్సీలో దర్శనిమివ్వడంతో సురక్ష గ్రామ సభకు వచ్చిన ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారు.తాము ఉంటున్నది నెల్లూరు జిల్లానా లేక తిరుపతి జిల్లానా అనే సందిగ్ధంలో పడిపోయారు. వచ్చిన అధికారులు కూడా ఆ బోర్డు వైపు కన్ను ఎత్తి చూసిన దాఖలాలు లేవు.



స్విమ్స్‌లో లుకలుకలు

వెంగమ్మ తొలగింపుపై ఆందోళన
సదాభార్గవి బాధ్యతలపై విస్మయం
టిటిడి వైఖరిపై సర్వత్రా పెదవి విరుపు

ప్రజా'దృష్టి'

ప్రజాశక్తి- తిరుపతి

శ్రీ వేంకటేశ్వరా వైద్యవిజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో లుకలుకలు తీవ్రతరమవుతున్నాయి. మూడు దశాబ్దాలుగా న్యూరాలజిస్టుగా, దశాబ్దకాలం పాటు డైరెక్టర్‌గా ఎనలేని సేవలు చేసిన భూమా వెంగమ్మను తొలగించిన తీరుపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆనవాయితీకి విరుద్ధంగా డైరెక్టర్ నియామకం పట్ల ఆందోళన నెలకొంటోంది. నిబంధనలను తుంగలో తొక్కి వైద్యేతరులైన ఐఎఎస్ అధికారి సదాభార్గవి నియామకం పట్ల స్విమ్స్ వర్గాల్లోనే విస్మయం వ్యక్తమవుతోంది. స్విమ్స్‌ను కేవలం ఓ ఆదాయవనరుగా చూస్తూ, సామాజిక బాధ్యత నుంచి తప్పుకునేలా ప్రవర్తిస్తున్న టిటిడి యాజమాన్య వ్యవహారశైలిని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలూ తీవ్రంగా తప్పుబడుతున్నాయి. ఓ మహిళా డైరెక్టర్‌గా ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని, స్విమ్స్‌ను ప్రజలకు, రోగులకు ఉపయోగపడేట్లు తీర్చిదిద్ది, కరోనా సమయంలో వేలాదిమందికి ప్రాణదానం చేసిన వెంగమ్మ సేవలను విస్మరించడం బాధాకరమంటూ స్విమ్స్‌లోని ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు వాపోతుండటం గమనార్హం.

నిబంధనలకు విరుద్ధంగా వెంగమ్మ తొలగింపు

దాదాపు 30 ఏళ్లపాటు న్యూరాలజిస్టుగా స్విమ్స్‌కు డాక్టర్ భూమా వెంగమ్మ ఎనలేని సేవలు చేశారు. అలాగే ఆరేళ్లపాటు విజయవంతంగా డైరెక్టర్‌గానూ పనిచేశారు. 2021 నుంచి మరో మూడేళ్లపాటు ఆమెనే డైరెక్టర్‌గా కొనసాగేలా ప్రభుత్వం ఉత్తర్వులనూ ఇచ్చింది. 2024 జూలై 28 వరకు ఆమె ఆస్థానంలో కొనసాగాల్సి ఉంది. ఇంకా ఏడాది పదవీకాలం ఉండగానే అనూహ్యంగా ఆమెను ఉన్నపళంగా రెండురోజుల క్రితం తొలగించారు. ఏమాత్రం ముందస్తు సమాచారం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ' ఇది టిటిడి బోర్డు నిర్ణయం ' అంటూ వెళ్లగొట్టారు. గతంలో స్విమ్స్‌లో పనిచేసిన ఏ డైరెక్టర్‌ను అయినా తొలగించినప్పుడు వారి సేవలను, సమర్ధతకు గుర్తింపునిచ్చి, ఎంతో గౌరవప్రదంగా సత్కరించేది. పదవీవిరమణ సభలను నిర్వహించేది. వారి ప్రతిభను ప్రకటించేది. సాంప్రదాయంగా వస్తున్న ఆనవాయితీలతో సాగనంపేది. కానీ వాటికి పూర్తి భిన్నంగా, నిబంధనలకు విరుద్ధంగా తొలగించడం పట్ల తీవ్ర విమర్శలు

2 లో



తోతాపురి మామిడి కిలో రూ.12
ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చర్యలు : కలెక్టర్

2 లో

డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావుకు అవార్డు
నేడు ఐఎంఎ రాష్ట్ర వైద్యుల దినోత్సవం



'ప్రజాశక్తి' వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం ఈదులగుంటలో డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తి, ఎంజీఎం ఆసుపత్రి సంయుక్తంగా శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈదులగుంటకు చెందిన సుమారు 150 మందికి పైగా ప్రజలు శిబిరానికి హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన సీపీఎం నియోజకవర్గ ఇంచార్జి అంగేరి పుల్లయ్య, ఎంజీఎం డైరెక్టర్ మయూర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఎంజీఎం సంస్థ ముందుకెళుతోందన్నారు. ముందస్తుగా రోగాలను గుర్తించి సకాలంలో నయం చేసేందుకు వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. ప్రజాశక్తి కోరితే వారి భాగస్వామ్యంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని మయూర్ హామీ ఇచ్చారు. ఎంజీఎంలో అందుబాటులో ఉన్న అధునాతన అత్యవసర వైద్యాన్ని శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీపీఎం పట్టణ బాధ్యుడు గంధం మణి, రాజా, 'ప్రజాశక్తి' జాబ్‌వర్కు ఇన్‌ఛార్జి గుణశేఖర్, పాత్రికేయులు కామేష్,



ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, ప్రజాశక్తి సిబ్బంది

కిషోర్, దనశేఖర్, వెంకటేష్, ఎంజీఎం వైద్యులు వివేక్ చైతన్య, దినేష్, ఉమా మహేశ్వర్ రావు, దిలీప్, అర్చన, సిబ్బంది మధు, చరణ్ పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

సమస్యల పరిష్కార వేదిక 'జగనన్న సురక్ష'

అర్హత సాధించారని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సమస్య పరిష్కారానికి 'రాజస్థాన్'కు

గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏవీ అందడం లేదని కలెక్టర్ దృష్టికి మల్లు మౌలారెడ్డి తీసుకెళ్లారు. ప్రజాసాధికార సర్వేలో రాజస్థాన్‌లో ఉన్న వ్యక్తి పేరు మీద చూపుతుండడంతో బయోమెట్రిక్ తీసుకెళ్లి వాలంటీర్‌కు అవగాహన కల్పించి రాజస్థాన్‌కు వెళ్లి అక్కడ బయోమెట్రిక్ వేసి వెంటనే 48 రోజుల్లోపు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు.

ఉప్పునీరు తాగుతున్నాం

అరుంధతివాడ మహిళలు కలెక్టర్‌తో మాట్లాడుతూ తాము ఉప్పునీరు తాగి జీవనం సాగిస్తున్నామన్నారు. గ్రామస్తులకు వెంటనే ఆర్‌ఒ ప్లాంట్ మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని ఆర్డీవో కిరణ్‌కుమార్‌ను ఆదేశించారు. స్మశానానికి వెళ్లే దారి ఆక్రమించారని ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో పరిష్కరించాలని తహశీల్దార్ శ్రీనివాసులుకు హెచ్చరించారు. కరెంట్ వైర్లు చేతికందే ఎత్తులో ఉన్నాయని రైతులు తెలపడంతో 48 గంటల్లో పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరించారు.

పథకాల సృష్టికర్త జగన్మోహన్‌రెడ్డి : మేయర్

తిరుపతి టౌన్ : అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు పొందలేని వారిని గుర్తించి వారికి అవసరమైన సర్టిఫికేట్లు ఇప్పించి, ప్రభుత్వ పథకాలను వారికి అందేలా చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అన్నారు. శనివారం 40, 41, 42, 43 డివిజన్లలో సురక్షా క్యాంపులు నిర్వహించారు. డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణ, ఆర్డీవో కనక నరసారెడ్డి పాల్గొన్నారు.

కాలువల్లో చెత్త వేసే వారికి జరిమాన : కమిషనర్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

నగరంలో ఎక్కడైన కాలువల్లో చెత్త వేసే వారిని గుర్తించి వారికి జరిమాన విధించాలని, అదేవిధంగ రోడ్లపై భవన నిర్మాణ వ్యర్థాలు వేసే వారికీ జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నగరంలోని గంగమ్మగుడి, పెద్దకాపు లే అవుట్, జయశ్యాం థియేటర్ పరిసరాలు, శ్రీనివాసం ముందర ఏరియాలో శనివారం ఉదయం కమిషన్ హరిత పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు కమిషనర్ హరిత సూచనలు చేస్తూ రోడ్లపై శానిటేషన్ కి ప్రాధాన్యత ఇచ్చి స్వచ్ఛ సర్వేక్షన్లో ముందుకు వెళ్లాలంటే ముఖ్యంగా పరిసరాలు, కాలువలు, రహదారులు శుభ్రంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవళ్ళికా రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

భక్తులకు బంగారం అప్పగింత

ప్రజాశక్తి-తిరుపతిటౌన్

హెచ్‌విసి ఏరియా స్వచ్ఛత కార్పొరేషన్‌లో పని చేయుచున్న సుశీలమ్మ, మోహనమ్మ రూమ్ నెంబర్ 672 లో క్లినింగ్ కి వెళ్ళినపుడు రూమ్ లో బంగారు నగలు (నల్లపూసల చైను , జత కమ్మలు ఉంగరం) దొరికాయి. సూపర్‌వైజర్ చలపతి వాటిని అటెండర్ ద్వారా హెచ్‌విసి ఆఫీసులో అందజేయగా బంగారం పోగొట్టుకున్న వారికీ ఫోన్ ద్వారా తెలియజేసి పిలిపించి తిరిగి బంగారం అప్పగించారు. పోగొట్టుకున్న బంగారం దొరకడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



(మొదటిపేజీ తరువాయి)

స్విమ్స్‌లో లుకలుకలు

వెల్లువెత్తుతున్నాయి. వయస్సు రీత్యా 63 ఏళ్ల వెంగమ్మను పదవీవిరమణ చేయించాల్సి వచ్చినా అది కేవలం న్యూరాలజీ విభాగాధిపతిగానే కానీ డైరెక్టర్ కం వైస్ ఛాన్సలర్‌గా కాదన్నది స్విమ్స్ వర్గీయుల వాదన. అలాగే ఏ కారణంతోనైనా డైరెక్టర్ బాధ్యతలను నుంచి తప్పించాల్సి వస్తే ఆబాధ్యతను తాత్కాలికంగా మెడికల్ సూపరింటెండెంట్ లేదా డీన్‌కు అప్పగించేవారు. కానీ ఓ ఐఎఎస్ అధికారిని డైరెక్టర్‌గా నియమించడం ఏంటంటూ టిటిడి తీరుపై తీవ్ర దుమారం నడుస్తోంది.

వెంగమ్మ చేసిన తప్పేంటి?

" ఇది టిటిడి బోర్డు నిర్ణయం " అంటూ వెంగమ్మను ఉన్నపళంగా తొలగించిన యాజమాన్యం దానికి కారణాలేంటనేది మాత్రం చెప్పకపోవడం శోచనీయం. నిజంగా వెంగమ్మ డైరెక్టర్‌గా తన పదవిని దుర్వినియోగం చేసుంటే దానిపై విజిలెన్స్ విచారణ చేపట్టి నిజాలను నిగ్గు తేల్చాలి. నిజంగా తప్పు చేసుంటే శాఖాపరమైన చర్యలు తీసుకోవచ్చు. దాన్ని ఎవరూ వ్యతిరేకించరు. కానీ అలాకాకుండా ఉన్నపళంగా తొలగించడం పట్లే తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే టిటిడి పరిధిలోకి చేరిన స్విమ్స్‌లో 80 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ కేసులే కావడం, ప్రభుత్వంపై భారం పెంచడం, స్విమ్స్‌ను ఆదాయ వనరుగా మార్చలేదన్న కారణాలతోనే వెంగమ్మపై టిటిడి, పాలక పెద్దలకు ఆగ్రహం కలిగించాయని తెలుస్తోంది. ఈ కారణాలతోనే ఇటీవల జరిగిన టిటిడి పాలకమండలి సమావేశంలో చర్చించి, నిర్ణయించి దాన్ని గోప్యంగా ఉంచారన్న ప్రచారం ముమ్మరంగా సాగుతోంది.

టిటిడి తీరు సరికాదు : కందారపు మురళి, సిఐటియు

ఓ మహిళా డైరెక్టర్‌గా, న్యూరాజిస్టుగా ఎనలేని సేవలు అందించిన డాక్టర్ భూమా వెంగమ్మ పట్ల టిటిడి తీరు సరికాదు. స్విమ్స్‌ను ప్రజలకు ఉయయోగపడేట్టు మార్చిన వెంగమ్మ స్విమ్స్ ప్రతిష్టను పెంచారు. కరోనా సమయంలో ఆమె పాత్ర కీలకం. అయితే స్విమ్స్‌ను ఆదాయ వనరుగా చూస్తున్న టిటిడి పెద్దలు, ఆగ్రహించి హఠాత్తుగా బయటకు పంపిన తీరు శోచనీయం. టిటిడి ఏకపక్షంగా వ్యవహరిస్తూ, నిబంధనలను, సాంప్రదాయాలను గాలికొదిలేస్తోంది. దీర్ఘకాలం సేవలందించి, స్విమ్స్ అభివృద్ధికి కృషిచేసిన వెంగమ్మ పట్ల టిటిడి, పాలక పెద్దలు అనుసరిస్తున్న వైఖరిని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోంది.

వైద్యోనారాయణో హరి అంటే ఇదేనా? : నవీన్ కుమార్‌రెడ్డి, కన్వీనర్, రాయలసీమ పోరాట సమితి

' వైద్యోనారాయణో హరి ' అంటూ చేస్తున్న టిటిడి ప్రచారమంతా నీటిమూటలేనని వెంగమ్మ ఘటనతో తేలిపోతోంది. ఎంతోమందికి ప్రాణదానం చేసిన వైద్యులను సత్కరించాల్సిన వారే కేవలం ఏమాత్రం మానవత్వం లేకుండా అవమానకరమైన రీతిలో వారిని వెళ్లగొట్టడం సరికాదు. రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం తన పదవిని కోల్పోయినప్పుడు ' ఆపధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగించడం ఆనవాయితీ. అయితే దీనికి భిన్నంగా ఉన్నపళంగా వెంగమ్మను తొలగించి, నిబంధనలకు విరుద్ధంగా ఓ ఐఎఎస్ అధికారిని డైరెక్టర్‌గా నియమించడం దారుణం. స్విమ్స్ ఆస్పత్రికి అత్యవసరంగా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చే పేదరోగులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇప్పటికైనా మంచి నిర్ణయం తీసుకోవాలి.

తోతాపురి మామిడి కిలో రూ.12

ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి జిల్లాలోని కొన్ని మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు తోతాపురి మామిడి పండ్లను పల్ప్ ప్రాసెసింగ్ కోసం అసాధారణంగా తక్కువ ధరకు తిరుపతి జిల్లాలో కొనుగోలు చేస్తున్నాయని, దీనివలన రోజురోజుకు జిల్లాలో తోతాపురి మామిడి పండ్ల ధర తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తోందనీ, జిల్లాలో మామిడి రైతులకు మేలు చేకూర్చే విధంగా తోతాపురి మామిడిపంటకు గిట్టుబాటు ధర కల్పించే దిశగా ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఒక కేజీ తోతాపురి మామిడి ధర 12 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి చెప్పారు. దీనికి అదనంగా ట్రాన్స్పోర్ట్ చార్జీలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచి నాణ్యమైన పండ్ల ఉత్పత్తి కోసం మామిడి పండ్ల ఉత్పత్తి దారులు చేసిన పెట్టుబడి, శ్రమకు గిట్టుబాటు ధరకు అందించకుండా కొనుగోలు ద్వారా రైతులు నష్ట పోతున్నారని తెలిపారు. మన దగ్గర మామిడి పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్లు చాలా తక్కువ రేటుకు కొంటున్నాయని, ఇదే రకం పండ్లు పక్క రాష్ట్రాలలో ఎక్కువ ధరతో అమ్ముడు పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తర్వులను ఉల్లంఘిస్తే అట్టి ప్రాసెసింగ్ యూనిట్లు, ఫ్యాక్టరీ, మండీలను సీజ్ చేయడం జరుగుతుందని, ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిగణించి చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

36 గంటల అంగన్‌వాడీ సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి



ఐసిడిఎస్, అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 10, 11 తేదీల్లో కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న 36 గంటల సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు అనుబంధ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వాణి శ్రీ పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం ఆ యూనియన్ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు ఇస్తామని చెప్పి నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు అతిగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయలేదని మండిపడ్డారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలనీ, హెల్పర్ ప్రమోషను వయస్సు 50 ఏండ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. అంగన్వాడిలో రాజకీయ జోక్యం అరికట్టాలనీ, ప్రీ స్కూల్ వ్యవస్థను బలోపేతం చేయాలని చెప్పారు. అంగన్వాడి పిల్లలకు అమ్మఒడి, యూనిఫాం ఇవ్వాలనీ, లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఇవ్వాలి. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబములో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనీ, బీమా అమలు చేయాలన్నారు 2017 నుండి పెండింగ్లో ఉన్న టి.ఎ. బిల్లులు ఇవ్వాలనీ, వేతనంతో కూడి మెడికల్ లీవ్ ఇవ్వాలని కోరారు. పద్మలీల, రాజేశ్వరి, సిఐటియు నాయకులు ప్రసాద్ రావు, పెనగడం గురవయ్య, అంగేరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావుకు అవార్డు

నేడు ఐఎంఎ రాష్ట్ర వైద్యుల దినోత్సవం



తిరుపతి సిటి : డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావును డాక్టర్ ఎకెఎన్ సిన్‌హా ఐఎంఎ రాష్ట్రీయ సమాన్ 2023 అవార్డును బీహార్ రాష్ట్ర ఐఎంఎ భవన్ ట్రస్టీస్ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రదానం చేయాలని నిర్ణయించారు. ఆదివారం పాట్నాలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ శ్రీహరిరావు పరోక్షంగా ఈ అవార్డును స్వీకరించనున్నారు. డాక్టర్ శ్రీహరిరావు ప్రముఖ వైద్యులుగా, రేడియాలజిస్ట్‌గా సుపరిచితులు. ఐఎంఎ రాష్ట్ర వైద్యుల దినోత్సవం పైవైస్రాయ్ హోటల్లో నిర్వహించనున్నారు. ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పాల్గొంటారు.

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ : ఆర్డీవో

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

ఎన్నికల కమిషన్ జారీ చేసిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ –2024 ఉత్తర్వులను అనుసరించి నవీకరణ చేపట్టాల్సి ఉంటుందని, నియోజకవర్గ తహసిల్దార్లు బి.ఎల్.ఓ.లకు శిక్షణ ఇవ్వాలని చంద్రగిరి ఇఆర్‌ఓ ఆర్డిఒ కనకనరసా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక ఆర్డిఒ కార్యాలయంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ – 2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో , నియోజికవర్గ తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఆర్డిఒ కనకనరసా రెడ్డి ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ –2024 పక్కాగా చేపట్టాల్సి ఉంటుందని, చిన్న పొరపాటుకు తావివ్వరాదని, ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించి షెడ్యుల్ కు ముందే అవగాహన కలిగి ఖచ్చితమైన జాబితా తయారీలో భాగస్వామ్యులు కావాలని అన్నారు. ప్రదానంగా దష్టి పెట్టాల్సింది ఒకే ఇంటిలో 10 మంది ఓటర్లు పైన వున్నవి గుర్తించాలని, ఒకే కుటుంబం వారు ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేవిధంగా, ఇంటి నెంబర్లు జీరో లేకుండా జాబితా తయారు కావాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు బి.ఎల్.ఎ.లను నియమించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయిలో సవరించిన ఓటర్ల జాబితాను 2024 జనవరి 5 న ప్రచురించే విధంగా సిద్ధం చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమీక్షలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని , కాంగ్రెస్ నాయకులు నారాయణ స్వామి, బి జే పి దీనదయాళ్ , చంద్ర గిరి ఎ ఇ ఆర్ ఓ, తహసిల్దార్ శిరీష , చిన్నగొట్టిగల్లు తహసిల్దార్ లోకేశ్వరి , డి టి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

2 న యుపిఎస్సి ఉద్యోగ పరీక్షలు

ప్రజాశక్తి-తిరుపతిటౌన్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించనున్న ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్స్ అకౌంట్ ఆఫీసర్స్ / ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ ఉద్యోగాలకు ఈనెల 2వ తేది పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి కోదండరామిరెడ్డి సూచించారు. శనివారం ఉదయం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో యుపిఎస్సి పరీక్షల నిర్వహణపై యుపిఎస్సి డిప్యూటి సెక్రటరీ రాజ్ కుమార్ వర్షన్ , పర్యవేక్షణ అధికారులు , చీఫ్ సూపర్నెంట్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో తిరుపతి లో 8 పరీక్ష కేంద్రాలలో ఉదయం సెషన్లలో 9.30–11.30 గంటల మధ్య 3792 మంది ,మధ్యాహ్నం 2.00–4.00 సెక్షన్ లో 3953 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు పరీక్షలకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు.



'జగనన్న సురక్ష' ప్రజలకు వరం


గూడూరు


పుత్తూరు


వెంకటగిరి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: ముఖ్యమంత్రి తీసుకొచ్చిన 'జగనన్న సురక్ష' పథకం ప్రజలకు వరమని.. స్వచ్ఛాంధ్ర సంస్థ ఛైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ అన్నారు. గూడూరులో జరిగిన కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లను దేవసేనమ్మ చేతుల మీదుగా అందించారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలదే హవాగా ఉండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని తెలిపారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, నాశిన నాగులు, గోపాల్ యాదవ్, అజీజ్ ఖాన్, సందాని, గిరిబాబు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

పుత్తూరు టౌన్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'జగనన్న సురక్ష' అని మంత్రి రోజా సోదరుడు రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. పుత్తూరు మండలం గోపాలకష్ణాపురం సచివాలయం, పుత్తూరు మున్సిపాలిటీ ఒకటో వార్డులోని పల్లూరు సచివాలయం వద్ద జగనన్న సురక్ష పథకంపై సమావేశాలు నిర్వహించారు. వాలంటీర్లు గడపగడపకు వెళ్లి ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కావాలో అడిగి తెలుసుకోవాలని.. ప్రజలకు తక్షణం కావాల్సిన సర్టిఫికెట్లు అందించాలన్నారు. గోపాలకష్ణాపురం సచివాలయం పరిధిలో 250 మందికి, పల్లూరు సచివాలయంలో 410 మందికి ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తున్నామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెఎల్‌ఎంఎన్ రెడ్డి, ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్లు జయప్రకాష్, కౌన్సిలర్ గుణశేఖర్, ఏకాంబరం, భానుమతి చక్రంపాణి, జాన్ కెనడి, ఎంపీడీవో ఇందిరమ్మ, తహశీల్దారు, ఎంపీపీ మునివేలమ్మ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, సచివాలయ మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యమని.. సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని నెల్లబల్లి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాకమునుపే ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు 3,642 కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న సురక్షను ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు గోపిరెడ్డి, ఎంపీడీవో సింగయ్య, మండల శాఖ అధికారులు, జడ్పీటీసీ సభ్యులు రమేష్, మండల ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, సర్పంచ్ రజిని తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని కాపుగున్నేరి పంచాయతీ గ్రామ సచివాలయ ఆవరణలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో పటాన్ రఫీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంతో అర్హులైన ప్రతిఒక్కరికీ మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, తహశీల్దారు రూప్‌చంద్, పంచాయతీ కార్యదర్శి శారదాదేవి, అధికారలు, నాయకులు పాల్గొన్నారు.

పెళ్లకూరు: తాల్వాయిపాడు గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ కుమారి కల్పన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంజీవయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలనుకు మించి ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు. ఎంపీపీ శేఖర్ రెడ్డి, జడ్పిటిసి ప్రిస్కిల్లా, రఘునాయుడు, వైస్ ఎంపీపీ సుధారాణి, సోషల్ వెల్ఫేర్ డీఈ చంద్రశేఖర్, తహశీల్దారు రామయ్య, ఎంపీడీవో సురేష్‌బాబు, అన్ని శాఖల అధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

వెంకటగిరి: నవశకంతో అర్హులైన లబ్ధిదారుల సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం వెంకటగిరి మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నవశకం కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఛైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభమైన 7 రోజుల్లోనే అనూహ్య స్పందన లభించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, డీఎల్‌డీవో సుశీలాదేవి, కమిషనర్ వెంకటరామయ్య, వార్డు కౌన్సిలర్లు పేనేటి సుబ్బారావు, తూపాటి సుజాత, పొట్టేళ్ల ప్రభావతి, కందాటి కళ్యాణి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని డీఎన్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో లైన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడు రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. 2023-24 సంవత్సరానికి నూతన అధ్యక్షులుగా ఎస్.ఎల్.ఎన్.స్వామి సెక్రెటరీ గోపీనాథ్‌రెడ్డి, ట్రెజరర్ పీ.వీ.మనోజ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ క్లబ్‌తో పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరం మాజీ సభ్యులకు వీడ్కోలు పలుకుతూ ఘనంగా క్లబ్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ సభ్యులు మాజీ రీజన్ ఛైర్మన్ ఆర్.వి రావు, మాజీ జోన్ ఛైర్మన్ మురళీనాయుడు, మాజీ అధ్యక్షుడు పెల్లేటి వెంకట్రామిరెడ్డి, వేణురెడ్డి, బాబురావు, ముప్పాల మురళీరాజు, వరదిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, బండ్ల సుధాకర్, శివరాం, సుబ్రహ్మణ్యం, విజయకుమార్, రాధాకష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, పి.వి.రావు, హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

రూ.26 లక్షలతో సిమెంటురోడ్డు నిర్మాణం



ప్రజాశక్తి-తిరుచానూరు: తిరుచానూరుకు కూతవేటు దూరంలో ఉన్న ముళ్లపూడి గ్రామంలో సర్పంచ్ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.26 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. తనకు సహకరిస్తున్న ఎంపీటీసీ వాసురెడ్డి, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కుప్పిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

తిరుచానూరులో భక్తులకు అన్నదానం



ప్రజాశక్తి-తిరుచానూరు: తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు శనివారం సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో తిరుచానూరు ఎంపిటిసి నరేష్‌రెడ్డి, బ్రాహ్మణపట్టు ఎంపిటిసి యోగనందరెడ్డి, ముండ్లపూడి సర్పంచ్ సన్యాసి సురేష్, వార్డు సభ్యులు మునీంద్ర రాయల్, యువత పాల్గొన్నారు.


మద్యం తాగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: గంగాధర నెల్లూరు మద్యం దుకాణం వద్ద గుర్తుతెలియని వ్యక్తి మతి చెందారు. వివరాలు.. స్థానిక మద్యం దుకాణం వద్ద శుక్రవారం రాత్రి ఓ వ్యక్తి ఎక్కువగా మద్యం సేవించాడు. శనివారం ఉదయం ఆ వ్యక్తి ప్రభుత్వ మద్యం దుకాణం దగ్గరలోనే మత్తులోనే మరణించినట్లుగా స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో స్పందించిన ఎస్ఐ రామాంజనేయులు విచారణ వేగవంతం చేశారు. మృతుడు కార్వేటినగరం మండలం జాండ్లపేటకు చెందిన మునీంద్రగా పోలీసులు కనుగొన్నారు. కాగా భార్య కాపురానికి రాలేదని మద్యానికి బానిసై మునీంద్ర మతి చెందినట్లు గుర్తించారు. వీరికి రెండేళ్ల కుమార్తె ఉందని విచారణలో తేలింది. మునీంద్రా మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు చిత్తూర్ రూరల్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని కేజీ సత్రం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చికురుపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ సుమోలో కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడ్డాడు అక్రమ మద్యం రవాణా కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ అన్నారు. దాడులలో చిత్తూరు ఇంటెలిజెన్స్ ఎస్సై పద్మ గౌతమ్, కానిస్టేబుల్ వెంకటేష్, కిరణ్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి లేదు'



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మున్సిపల్ పాలకులు, అధికారులకు పట్టణ వాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ఎలాంటి చిత్తశుద్ధి కనిపించడంలేదని.. కనీసం డ్రైనేజీ సమస్యను పరిష్కరించలేని స్థితిలో ఉన్నారని మున్సిపల్ ఫ్లోర్ లీడర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నంనాయుడు అన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికులు ఒకరిపై ఒకరు పోలీసు కేసులు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని.. దీనికి మున్సిపాలిటీ అసమర్థత కారణం కాదా..? అని ప్రశ్నించారు. పట్టణంలో తాగునీరు సక్రమంగా అందడం లేదని..ప్రతి మున్సిపల్ సమావేశంలో రూ.లక్షలు తాగునీటి బోర్ల మరమ్మతులకు వెచ్చిస్తున్నట్లు ఆమోదించుకుంటున్నారు. క్షేత్ర స్థాయిలో మాత్రం తాగునీటి సమస్య అలాగే ఉందని వాపోయారు. పట్టణంలో అభివద్ధి అటకెక్కిందని..టీడీపీ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేసినా మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మాణానికి రెండు సార్లు టెంకాయ కొట్టారు.. సగం పనులు కూడా పూర్తి కాలేదన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 90 శాతం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. జగనన్న కాలనీల్లో ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనుకలా ఇళ్ల పరిస్థితి ఉందన్నారు. వీధుల్లో కనీసం వీధి దీపాలు కూడా వెయ్యడం లేదని.. డ్రైనేజీ, రోడ్లు లేకుండా స్థానికులు పడుతున్న ఇబ్బంది పడుతున్నారని వాపోయారు.

ఏరియా ఆసుపత్రిలో సిమెంట్ బెంచీలు



ప్రజాశక్తి-గూడూరు: గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోటరీ క్లబ్-గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రికి వచ్చే ప్రజల సౌకర్యార్థం రెండు సిమెంట్ బెంచ్‌లను ఏర్పాటు చేశారు. చిట్టమూరు వెంకటసుబ్బారెడ్డి-సుదర్శనమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు చిట్టమూరు శ్రీధర్‌రెడ్డి, అమర్తలూరు చెన్నయ్యశెట్టి-వెంకట శేషమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు అమర్తులూరు కామేశ్వరరావు కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ధనుంజయ రెడ్డి, ఆర్ ఎం ప్రదీప్, మయూరి శ్యామ్ యాదవ్, శివ, మౌలాలి, హరినాద్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగుగంగ నీటిని అందించండి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీగా ఉన్న సమయంలో చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలుగు గంగ నీటిని స్థానిక ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారని, హామీ మేరకు తెలుగు గంగ నీటిని ప్రజలకు అందించాలని శనివారం సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో పంచాయతీ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో వినతి ఇచ్చారు. సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీ సమీపంలో అటవీ ప్రాంతం కావడంతో కండకాల్లో మురుగునీరు చేరి దోమల బెడద అధికంగా ఉందని, వాకింగ్ చేపట్టాలని, అలానే ఇటీవల బాలకష్ణాపురం వద్ద కూల్చివేసిన బస్సు షెల్టర్ ను తిరిగి నిర్మించాలని సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షులు జడారెడ్డి భాస్కర్ రెడ్డి ఉప సర్పంచ్ అశోక్ కుమార్ రెడ్డికి, కార్యదర్శి విజయభాస్కర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి బీసీ సెల్ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్, నారాయణ, నాగభూషణం, వెంకటసుబ్బమ్మ, గోపి తదితరులు పాల్గొన్నారు.

డిక్సన్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి విమానాశ్రయం సమీపంలోని డిక్సన్ కంపెనీలో మెషిన్ ఆపరేటర్లు, సూపర్వైజర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పదవ తరగతి డిగ్రీ చదివిన వారు ఈ ఉద్యోగాలకు అర్హులు. 13 వేల నుండి 20వేల వరకు జీతభత్యాలు ఉన్నాయని కంపెనీ వారు తెలిపారు. మరిన్ని వివరాలకు 8574777999 ను సంప్రదించాలన్నారు.

చేపల వ్యాపారులను ఆదుకోవాలి



ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని చేపల మార్కెట్ నిర్మాణం చేపట్టి చేపల వ్యాపారులను ఆదుకోవాలని మత్స్యకార మహిళలు ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత చేపల మార్కెట్ పడగొట్టి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా.. ఇప్పటివరకు నిర్మాణం పూర్తి కాలేదన్నారు. దాదాపు రెండు సంవత్సరాల నుండి రోడ్లపైనే వ్యాపారం చేసుకొని జీవిస్తున్నామన్నారు. వీలైనంత త్వరలో చేపల మార్కెట్ ను నిర్మించేలా సాయం చేయలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ సమస్య త్వరగా పరిష్కారం అయ్యేలా చూడటం తన బాధ్యతని హామీ ఇచ్చారు. బత్తల లక్ష్మి ప్రసన్న, ఇందిరమ్మ, అన్నపూర్ణమ్మ, సురేఖ, మంజుల, లలిత, మత్స్య కార మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం



ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు రెండో పట్టణ పరిధిలోని వి.యస్.ఆర్ పాఠశాలలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బాలకష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులకు వైద్యుల గొప్పతనాన్ని వివరించారు. కనిపించే ప్రత్యక్ష దైవాలే వైద్యులని.. సూచించారు. విద్యార్థులు వైద్యుల వేషధారణతో నాటక ప్రదర్శనలు చేయడం ఆకట్టుకుంది. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ యన్.అన్నపూర్ణ , ప్రిన్సిపల్ శాంత కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదకరం.. తలకోన జలపాతం

- వరుసగా మృత్యువాత పడుతున్న యువకులు - ఆందోళనలో యాత్రికులు
- పట్టించుకోని అటవీశాఖ అధికారులు



ప్రజాశక్తి-యర్రావారిపాలెం: ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన తలకోన అటవీ ప్రాంతం అంటేనే వేసవికాలంలో చల్లదనానికి మారుపేరు. తలకోనలోని ఆలయ దర్శనం అనంతరం ప్రతి యాత్రికుడు తలకోనకు మూడు కిలోమీటర్ల దూరంలోని 90 అడుగుల ఎత్తు నుంచి జాలువారే జలపాతం వెళ్లి సరదాగా కాసేపు సేద తీరాలనుకుంటారు. అయితే ఈ జలపాతానికి మహిళలు కంటే యువకులు ఎక్కువగా వెళుతూ ఉంటారు. ఈ క్రమంలో రాళ్లు, పెద్ద పెద్ద రాతి గుండ్ల మధ్యలో లోతైన నీటి మడుగులు ఉండటంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. యువకులు సరదా కోసం నీటిమడుగులో దూకుతున్నప్పుడు తిరిగి ప్రాణాలతో బయటపడటం లేదు. గత సంవత్సరం కాలంలోనే పదుల సంఖ్యలో యువకులు మడుగులో పడి మరణించారు. గత రెండు నెలల్లో చెన్నై, బెంగళూరు, తిరుపతికి చెందిన 6 మంది యువకులు నీటి మడుగులో పడి తిరిగిరాని లోకాలకు వెళ్లారు. ఎంతోమంది యాత్రికులు ప్రాణాలు కోల్పోతున్నా అధికారులు నిమ్మకు నీరొత్తినట్లు చూస్తూ ఉన్నారే తప్ప ఎటువంటి జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదు.

ప్రమాద సూచిక బోర్డులు పెట్టాలి

జలపాతానికి వెళ్లేటువంటి యాత్రికులు మత్యువాత పడకుండా ప్రమాద సూచిక బోర్డులు పెట్టి శాశ్వత నిర్మాణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అటవీ శాఖ అధికారులు దీనిపై ఇప్పటివరకు స్పందించడం లేదు. ప్రమాదం జరిగి స్వల్ప గాయాలు అయితే వైద్యం కోసం తిరుపతి, పీలేరు వెళ్లాల్సి వస్తున్నా.. మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. దీనిపై అటవీ శాఖ అధికారులు, పోలీసులు స్పందించాల్సిన అవసరం ఉంది. లేదంటే తరచూ జలపాతానికి వెళ్లే యాత్రికులు ప్రాణాలు గాలిలో కలిసికోవడం ఖాయం.

పోలవరం నిర్వాసితులకు సిఐటియు సంఘీభావం



ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : తిరుపతి జిల్లాలోని అన్ని మండలాల్లో సిఐటియు కార్యకర్తలు, కార్మికులు, నాయకులు పోలవరం నిర్వాసితులకు శనివారం సంఘీభావం ప్రకటించారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అన్నపూర్ణగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు పరిధిలో 392 గ్రామాలు మునకకు గురవుతున్నాయని, ఈ కారణంగా లక్షా 60వేల కుటుంబాలు ముంపుకు గురై నిరాశ్రయులవుతారని తెలిపారు. వీరి సంక్షేమం గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు పునరావాసం తమ బాధ్యత కాదన్నట్టు ప్రవర్తిస్తున్నాయని గుర్తు చేశారు. తిరుపతి రైల్వే స్టేషన్ లోని కాంట్రాక్ట్ కార్మికులు సంఘీభావం ప్రకటించిన కార్యక్రమంలో మురళితోపాటు సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.. బాలసుబ్రమణ్యం, నగర అధ్యక్షులు మునిరాజా, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రేఖా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్ఐసీ ఆవిర్భావ దినోత్సవం





ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని షిర్డీ సాయి నగర్ ప్రాంతంలోని ఎల్.ఐ.సి కార్యాలయంలో ఎల్.ఐ.సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచి యూనియన్ అధ్యక్షుడు ఆర్.వి.భాస్కర్ పాల్గొని పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ .ఐ.సీ పాలసీ కుటుంబానికి ఆర్థిక భరోసా అన్నారు. సంస్థ అభివద్ధికి కషి చేస్తున్న ఎల్.ఐ.సి సిబ్బంది, ఏజెంట్లను అభినందించారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి పి.వి.నాగరాజు, యూనియన్ ఉపాధ్యక్షులు మహబూబ్‌బాషా, సీఐటీయూ పోస్టల్ నాయకులు శ్రీనివాసరావు, శేఖర్‌రెడ్డి, శివకుమార్, యాకూబ్, విజయకుమార్, కె.వి.పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్, సురేష్, ఎల్.ఐ.సి అధికారులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక ఎల్ఐసీ కార్యాలయ ఆవరణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు, దస్తగిరి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి ఎన్.లక్ష్మణకుమార్ మాట్లాడుతూ వారంరోజుల పాటు అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. 3, 4 తేదీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, 5న ఆసుపత్రిలో రోగులకు రొట్టెల పంపిణీ, 7న స్విమ్స్ రక్తనిధి ఆధ్వర్యంలో ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో రక్తదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్, యూనియన్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రైల్వే డాక్టర్లకు అభినందనలు



ప్రజాశక్తి-రేణిగుంట: డాక్టర్స్ డే సందర్భంగా రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ రేణిగుంట బ్రాంచ్ రైల్వే హాస్పిటల్ డాక్టర్లను అసోసియేషన్ నాయకులు జయంత్‌కుమార్, వెంకటముని, రామ్మూర్తి, రఘు నాథ్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ రఘునాథరెడ్డి, సహాయ కార్యదర్శులు జ్ఞాన శేఖర్, రవీంద్రబాబు, వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీనివాసులురెడ్డికి ఘన సన్మానం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, విశ్రాంతి ఉద్యోగి, డాక్టర్ శ్రీనివాసులురెడ్డి 82వ జన్మదినం సందర్భంగా పట్టణంలోని స్థానిక ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామచంద్రానాయుడు, డాక్టర్ శ్రీనివాసులుండ్డిని, సభ్యులు కలసి, శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామచంద్ర నాయుడు మాట్లాడుతూ డాక్టర్ శ్రీనివాసరెడ్డి జన్మదినం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్ముగం, కె కుప్పయ్య శెట్టి, గుణశేఖర్ రెడ్డి, యుగంధర్ రాజు, జయరాం నాయుడు, వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ నేతకు నివాళులు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం ఆదివాడ గ్రామానికి చెందిన చిన్నబ్బా (49) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మరణించారు. శనివారం ఈ సమాచారం తెలుసుకొని నియోజకవర్గ టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నియాజ్ అలీ, తూగుండ్రం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు నీరజాక్షులు రెడ్డి, నేతలు కండిగ శంకర్, దాసరపల్లి శంకర్, చిన్నబ్బా భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

వనిత క్లబ్ సన్మానం



ప్రజాశక్తి-సూళ్లూరుపేట: వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాలు మేరకు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఉదయాస్తమాన సేవలు (డాన్ టు డస్)ఈ సంవత్సరం కూడా సూళ్లూరుపేట వాసవి వనిత క్లబ్ వారు శనివారం సభ్యుల సహకారంతో సన్మానాలు నిర్వహించినారు. ఈ సంవత్సరం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారు ఇచ్చిన సేవా కార్యక్రమాలు రైతు బంధు కార్యక్రమంలో భాగంగా ఒక పేద రైతుకు క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పని ముట్లు వితరణ చేశారు. రక్షక మిత్ర ద్వారా పంజాబ్ నందు బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఆఫీసర్ గా పనిచేస్తున్న చిలవనూరు చంద్రమౌళి రెడ్డి, పద్మావతి దంపతులను ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య నేస్తం పేద ఆర్యవైశ్యనకు నెలకు సరిపడు 25 కిలోల బియ్యం, ఫల సరుకులు వితరణ చేశారు. పదిమంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంటెంట్ డే సందర్భంగా డాక్టర్ సాయిరామ్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమములో వాసవి క్లబ్ అధ్యక్షురాలు సునీత, సెక్రటరీ కళావతి, ట్రెజరర్ శైలజ, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యలో మార్పులు అవశ్యకం

- మహిళా వర్సిటీ ఉపకులపతి ఆచార్య భారతి

ప్రజాశక్తి-క్యాంపస్: దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం ఉన్నత విద్యలో సమూల మార్పులు ఆవశ్యకమని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య డి భారతి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య ప్రణాళిక మండలి ఐదవ సమావేశం రాష్ట్రంలోని వివిధ విశ్వ విద్యాలయాల ఉపకులపతులు, విద్యావేత్తల సమావేశాన్ని కాకినాడలో జేఎన్టీయూ కళాశాలలో ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజులపాటు జులై 1, 2వ తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని నూతన జాతీయ విద్యా విధానం 2020ని ప్రవేశపెట్టిన మొట్టమొదటి విశ్వ విద్యాలయం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉన్నత విద్యలో తీసుకువస్తున్న సమూలమైన మార్పులకు అనుగుణంగా అకాడమిక్ అంశాలను, పాఠ్య ప్రణాళికలను, బోధనా పద్ధతులను శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పునికిపుచ్చుకొని ఎప్పటికప్పుడు వాటికి అనుగుణంగా మార్పులు, చేర్పులు చేస్తున్నామన్నారు. ఉన్నత విద్యలో వివిధ డిప్లమా కోర్సులను, ఉపాధిని కల్పించే అవకాశం కలిగి



ఉన్న కోర్సులను ప్రవేశపెడుతూ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అభివద్ధి పథంలో ముందుకు నడుస్తుందని అన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం జాతీయంగా, అంతర్జాతీయంగా ఉన్నటువంటి వివిధ ఉన్నతమైన పరిశ్రమలతో పాటు విశ్వవిద్యాలయాలతో బోధన, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం కోసం అవగాహన ఒప్పందాలను చేసుకుందని.. చేసుకుంటూనే ఉందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విశ్వవిద్యాలయాల నిధుల సంఘం ఛైర్మన్ ఆచార్య యం. జగదీష్ కుమార్, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కే. హేమ చంద్రారెడ్డి హాజరయ్యారని వెల్లడించారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



ప్రజాశక్తి-క్యాంపస్: విద్యార్థులు డ్రగ్స్ గురించి పూర్తిగా అవగాహన చేసుకుని ప్రజలకు అవగాహన కల్పిస్తూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని మైక్రో బయాలజీ విభాగాధిపతి ఆచారి చండీ కుమారి పిలుపునిచ్చారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవి ద్యాలయం అప్లైడ్ మైక్రో బయాలజీ, మైక్రోబయాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డ్రగ్ అబ్యూజ్మెంట్ అండ్ ఇల్లిసిట్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు డ్రగ్స్ తీసుకోవడంతో కలిగే అనర్థాల గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ పరిస్థితిలోని గాంధీ విగ్రహం ఎదుట సామాజిక అవగాహన కలిగించే స్కిట్, నాటకాన్ని డ్రగ్స్ తీసుకోవడంతో జరిగే అనర్థాలను గురించి వివిధ నాటక రూపాలలో విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో ఆచార్య సువర్ణ లతాదేవి, ఆచార్య జయ మాధురి, ఒప్పంద అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



ప్రజాశక్తి-క్యాంపస్: అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శనివారం చంద్రగిరి మండలం కొత్త శానంబట్ల, గంగుడుపల్లి, తుంగరాంపల్లి పంచాయితీలలో ఆమె బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని, ప్రతి ఒక్క టీడీపీ నాయకుడు, కార్యకర్త మినీ మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకువెళ్లాలని కోరారు. ప్రజా సంక్షేమానికి స్పష్టమైన పథకాలతో చంద్రబాబు ముందుకు వస్తున్నారన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై దష్టి సారించాలని బూత్ కన్వీనర్లు క్లస్టర్ ఇన్చార్జీలు, నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

ధర్మానికి మూలం వేదం

ప్రజాశక్తి-క్యాంపస్: సాక్షాత్తు బ్రహ్మదేవుడు వేదాలను సష్టించాడని, మానవులు ధర్మమార్గంలో నడవడానికి ఇవి మార్గదర్శకాలని ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి ఉద్ఘాటించారు. టీటీడీ పరిపాలన భవనం ప్రాంగణంలోని మైదానంలో జరుగుతున్న శ్రీశ్రీనివాస చతుర్వేద హవనం శనివారం మూడో రోజుకు చేరుకుంది. రాత్రి 7 గంటలకు ఆచార్య రాణి సదాశివమూర్తి "వేద వైభవం - యజ్ఞ సంస్కృతి" అనే అంశంపై ఉపన్యసిస్తూ భగవంతుడు సష్టించిన వేదాలు కేవలం వినపడ్డాయని, ఆ తర్వాత గురు-శిష్య పరంపర ద్వారా ఇవి వ్యాప్తి చెందుతూ వచ్చాయని చెప్పారు. టీటీడీ చతుర్వేద హవనాల ద్వారా వేదాల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఋగ్వేదంలో తొలి మంత్రం యజ్ఞయాగాల గురించి తెలియజేస్తుందన్నారు. లింగ పురాణం, కాశీ పురాణం, వరాహ పురాణంలో పేర్కొన్న విధంగా లోక కళ్యాణం కోసం యజ్ఞ యాగాలు నిర్వహించాలని సూచించారు. వేదపండితులు ఉదయం చతుర్వేద హవనం, మధ్యాహ్నం చతుర్వేద పారాయణం నిర్వహించారు. సాయంత్రం జరిగిన భక్తి సంగీత కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఆకాశమే హద్దుగా తాళపత్రాల పరిశోధనలు

- టీటీడీ జేఈవో సదా భార్గవి

ప్రజాశక్తి-క్యాంపస్: సనాతన భారతీయ విజ్ఞానం దాగి ఉన్న తాళపత్రాల్లోని విషయాలను నేటి తరానికి అందించడానికి ఆకాశమే హద్దుగా టీటీడీ పరిశోధనలు చేస్తోందని జేఈవో సదా భార్గవి చెప్పారు. శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో "మాన్ స్క్రిప్ట్ డిజిటైజేషన్ టెక్నాలజీస్" పై రెండు రోజుల జాతీయ స్థాయి సెమినార్ శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వర మాన్ స్క్రిప్ట్ ప్రాజెక్టుతో దేశం నలుమూలల నుంచి తాళపత్రాలు సేకరించి వాటిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటైజ్ చేస్తున్నామని చెప్పారు. డిజిటైజ్ చేసిన తాళ పత్రాలను 500 సంవత్సరాలు గడిచినా చెక్కు చెదరని విధంగా భద్రపరచే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. వ్యక్తులు, సంస్థలు తమ వద్ద తాళ పత్రాలు ఉంటే మాన్ స్క్రిప్ట్ ప్రాజెక్టు కు తెచ్చి వాటిని డిజిటైజ్ చేసుకుని వెళ్లొచ్చన్నారు. భావి తరాలకు ఉపయోగపడే తాళ పత్రాలను పుస్తక రూపంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈవో ఎవి ధర్మారెడ్డి మార్గదర్శనంలో ఈ ప్రాజెక్టు ఏడాది కాలంగా బ్రహ్మాండంగా పని చేస్తోందన్నారు.



సనాతన జీవన్ ట్రస్ట్ సహకారంతో తాళ పత్రాల డిజిటైజేషన్ కార్యక్రమం వేగంగా జరుగుతోందని ఆమె వివరించారు. జాతీయ సంస్కత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కష్ణమూర్తి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయం, జీవన విధానాలకు సంబంధించిన అనేక విషయాలు పూర్వీకులు తాళ పత్రాల్లో పొందుపరచారని చెప్పారు. వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదా శివమూర్తి, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్, తాళపత్ర పరిశోధకులు నరహరిశాస్త్రి, మాన్ స్క్రిప్ట్ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రాదేశ్యామ్, పరిశోధకులు పాల్గొన్నారు.

కొత్త శానంబట్లలో పశువైద్యశాల ఏర్పాటుకు శ్రీకారం

ప్రజాశక్తి-క్యాంపస్: చంద్రగిరి మండలం శానంబట్ల పంచాయతీ కొత్త శానంబట్ల గ్రామస్థులకు శుభవార్త అందనుంది. ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న పశు వైద్యశాల ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చొరవ తీసుకుని భవన నిర్మాణ పనులు చేయాలని అధికారులను ఆదేశించడం, అందుకు సరిపడ నిధులు మంజూరు చేయించడం చకచకా జరిగిపోయాయి. అయితే అవసరమైన స్థలం లేకపోవడంతో ఇంతకాలం ఎదురుచూసినప్పటికీ ఆ గ్రామానికి చెందిన మునిరత్నంరెడ్డి తన ఆధీనంలోని పొలాన్ని విరాళంగా ఇచ్చారు. దీంతో ఆసుపత్రి భవన నిర్మాణానికి వీలైనంత త్వరగా భూమి పూజ చేయనున్నారు. అలాగే తుడా నిధులతో నిర్మించే జగనన్న సమావేశ మందిరం పనులను అక్కడే ప్రారంభం చేయనున్నారు. అలాగే గ్రామస్థులకు అవసరమైన సురక్షిత మంచినీటి శుద్ధి కేంద్రం (ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్) ఏర్పాటుకు అదే గ్రామానికి చెందిన నరసింహారెడ్డి తన



కుమారుని జ్ఞాపకార్థం స్థలం కేటాయించడంతో శరవేగంగా పనులు పూర్తి చేయనున్నారు. కొత్త శానంబట్ల గ్రామంలో జరుగనున్న అభివద్ధి పనులకు సంబంధించిన స్థలం ఎంపికను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, వైసీపీ నేతలు సురేష్ రెడ్డి, శంకర్ యాదవ్, ఎంపీడీవో రమేష్ లు శనివారం పర్యవేక్షించారు.

ఎస్పీయంవీవీలో

ఐసీఎస్ఎస్ఆర్ రీసెర్చ్ మెథడాలజీ వర్క్‌షాప్

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఐసిఎస్ఎస్ఆర్ సదరన్ రీజినల్ సెంటర్ హైదరాబాద్ వారితో కలిసి సంయుక్తంగా వారం రోజులపాటు రీసెర్చ్ మెథడాలజీ వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం సోమవారం మూడో తేదీ మొదలై పదో తేదీ ముగుస్తుంది. వర్క్ షాప్ కోఆర్డినేటర్ గా ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి వ్యవహరిస్తున్నారు. కార్యక్రమానికి కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి పరిశోధక విద్యార్థినులు హాజరు కానున్నారని ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి తెలిపారు.

టీటీడీ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు

3, 4 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-క్యాంపస్: టీటీడీకి చెందిన శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి జూన్ 12 నుంచి మూడు విడతలుగా కౌన్సెలింగ్ నిర్వహించి ఇంటర్‌లో ప్రవేశాలు కల్పించారు. ఈ కౌన్సెలింగ్ లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఇదివరకే ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికి జూలై 3, 4వ తేదీల్లో స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తారని టిటిడి డీఈవో భాస్కర్‌రెడ్డిమ ఒక ప్రకటనలో తెలిపారు. మొదట టీటీడీ ఉద్యోగుల పిల్లలకు, ఎస్వీ బాలమందిరం పిల్లలకు, ఇదివరకు మూడు విడతల్లో సీటు వచ్చి వివిధ కారణాలతో అడ్మిషన్ పొందలేని వారికి, తిరుపతి స్థానిక విద్యార్థులకు, స్థానికేతరులకు ఈ ప్రాధాన్యత ప్రకారం సీట్లు కేటాయిస్తారు. జూలై 3న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పదో తరగతి లో 540 (90 శాతం), ఆపై మార్కులు పైన వచ్చిన వారికి, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు 539 నుండి 500 మార్కులు వచ్చిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. జూలై 4న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 499 నుంచి 450 మార్కులు వచ్చిన వారికి, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు 449 నుంచి 360 మార్కుల వరకు వచ్చిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. కౌన్సెలింగ్ కు హాజరయ్యే వారు అందుబాటులో ఉన్న సీట్ల వివరాలను ముందుగా తెలుసుకోవాలని కోరారు. స్పాట్ అడ్మిషన్ లో ప్రవేశాలకు హాస్టల్ వసతి ఉండదు. పదో తరగతి ఇంగ్లీష్ మీడియంలో చదివిన విద్యార్థులకు అదే మీడియంలో మాత్రమే ప్రవేశం కల్పిస్తారు. వారికి తెలుగు మీడియం గ్రూపులు కేటాయించడం జరగదని డీఈవో వెల్లడించారు.


విశ్వంలో జాతీయ చార్టెడ్ అకౌంటెంట్స్ డే

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతి విశ్వం టాలెంట్ స్కూల్‌లో జాతీయ చార్టెడ్ అకౌంటెంట్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ ఆడిటర్, తిరుపతి బ్రాంచ్ ఆడిటర్‌ల సంఘం మాజీ ఛైర్మన్ పి.సుదర్శనం నాయుడు మాట్లాడుతూ 1949లో భారత పార్లమెంటుతో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాని కనుగొన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జూలై 1న చార్టెడ్ అకౌంటెంట్స్ డే ని జరుపుకుంటారని, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అనేది భారతదేశ జాతీయ వత్తిపరమైన అకౌంటింగ్ బాడీ, రెండవ అతిపెద్ద అకౌంటింగ్ సంస్థ అని తెలిపారు. సీఏ కోర్సు అనేది ప్రపంచవ్యాప్తంగా అత్యంత గౌరవనీయమైన కోర్సులలో ఒకటి అని.. విద్యార్థులకు ఈ కోర్స్‌తో అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక వనరులను క్రమబద్ధీకరించడంలో చార్టెడ్ అకౌంటెంట్స్ కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుదర్శనం నాయుడుని విశ్వనాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వ చందన్ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరలు ఘనంగా సన్మానించారు.

ఎస్వీయూ మేనేజ్మెంట్ కళాశాల

ప్రిన్సిపల్‌గా ఆచార్య నరసయ్య

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం కామర్స్, మేనేజ్మెంట్ అండ్ కంప్యూటర్ సైన్స్ కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా అదే కళాశాల వైస్ ప్రిన్సిపల్, వాణిజ్యశాస్త్ర విభాగం అధ్యాపకులు ఆచార్య పివి. నరసయ్య నియమితులయ్యారు. ఈ మేరకు వర్శిటీ అధికారులు



శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ఉత్తర్వులు మేరకు కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా ఆచార్య నరసయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఈ పదవిలో కొనసాగిన ఆచార్య పద్మావతమ్మ పదవీకాలం ముగి యడంతో ఆ స్థానంలో ఆచార్య నరసయ్యను నూతన ప్రిన్సిపాల్‌గా నియమించినట్లు వర్శిటి అధికారులు పేర్కొ న్నారు. ఈయన రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఆచార్య నరసయ్యను వర్శిటి అధికారులు ప్రిన్సిపల్‌గా నియమించడంపై పలువురు అధ్యాపకులు, అధికారులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాల నూతన వైస్ ప్రిన్సిపల్‌గా వాణిజ్యశాస్త్ర విభాగం అధ్యాపకులు, విభాగాధిపతి ఆచార్య ఎం.వెంకటేశ్వర్లు నియమితులయ్యారు.

కలెక్టర్ ఆదేశాలు పాటించాలి



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మామిడి ధరలపై కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాలని ఉద్యానవన శాఖ సంచాలకులు కోటీశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని మామిడి రాంప్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టరు ఆదేశాల ప్రకారం జిల్లాలోని మామిడి రైతులకు తోతాపురి రకం మామిడికి ఒక టన్నుకు రూ.13 వేలు రవాణా ఛార్జీలతో కలిపి ఇవ్వాలని, పల్స్ యజమానుల నుంచి రాంప్ యజమానులందరూ కచ్చితంగా ఈ ఆదేశాలను అమలు పరచుటకై బంగారుపాళ్య పరిసర ప్రాంతాలలో ఉన్న ర్యాంప ులను, మండీలను తనిఖీ చేసి కలెక్టర్ ఆదేశాలను పాటించని యాజమాన్యంపై వ్యాపారమును నిలిపి వేయడంలో సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

నాడు-నేడు పనుల తనిఖీ



ప్రజాశక్తి-సోమల: మండలంలోని పలు ప్రాంతాలలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను, జగనన్న లేఔట్లలో లబ్ధిదారులు నిర్మిస్తున్న గహ నిర్మాణాలను, పాఠశాలల్లో చేపడుతున్న నాడు-నేడు అభివద్ధి పనులను ఎంపీడీవో నాగరాజు శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని, గహ నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయాలని, నాడు-నేడు అభివద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ ఏపీవో దినకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనూష, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం



ప్రజాశక్తి-గంగవరం: మాజీ మంత్రివర్యులు ఎన్.అమర్‌నాథ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని గుండిగల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జయసింహ ఆధ్వర్యంలో ఆ గ్రామం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన అనుశ్రీ, కళ్యాణి విద్యార్థులకు మొదటి ర్యాంకు వారికి రూ.3 వేలు, రెండవ ర్యాంకు వారికి రూ.2 వేల చొప్పున జయసింహ సొంత డబ్బులను బహుమతిగా అందజేసి వారి తల్లిదండ్రులను శనివారం దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జయసింహ మాట్లాడుతూ మా అధినేత అమర్‌నాథ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మీద అభిమానంతో వారి పుట్టినరోజు కార్యక్రమాన్ని చేపట్టడం గర్వకారణంగా అన్నారు.

డెంగ్యూపై అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి-యాదమరి: దోమ కాటుకు భారీ మూల్యం అని నినాదాలు చేస్తూ యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంత గేటు గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. జాతీయ డెంగ్యూ మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం సిహెచ్ఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లక్ష్మీపతి, అనసూయ, సిబ్బంది పాల్గొన్నారు.

22న స్పెషల్ లోక్ అదాలత్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: లోక్ అదాలత్‌లో ఉచితంగా కేసుల పరిష్కారం చేసుకొనుటకు కేసుదారులు ముందుకు రావాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా కోర్టులోని న్యాయ సదన్ భవనం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ రకాల కేసులకు సంబంధించి మీకు మీరే మీ కేసులను పరిరించుకోవడం కోసం ముందుకు రావలన్నారు. సుప్రీం కోర్టు మరియు హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యం లో ఈనెల 22న స్పెషల్ లోక్ అదాలత్‌ను మరియు సెప్టెంబర్ 9న జాతీయ మెగాలోక్ అదాలత్ నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. జులై 22న నిర్వహించే స్పెషల్ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో ముఖ్యంగా మోటార్ వాహనాలకు సంబంధించిన కేసులు మరియు రెవెన్యూ శాఖ వారు ప్రభుత్వ అభివద్ధి కోసం రైతుల నుండి తీసుకున్న భూములకు సంబంధించి రైతులకు నష్టపరిహారం చెల్లించే కేసులకు సంబంధించి కోర్టులలోను లేదా జేసి దగ్గర ఉన్న కేసులను స్పెషల్ లోక్ అదాలత్ లో పరిష్కారించు కోవచ్చునని,



కనుక వీటికి సంబంధించి కేసుదారులు ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చునని తెలిపారు. సెప్టెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో సిసిసి ఆక్ట్ సంబంధించి పోలీసు, రెవిన్యూ, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో నేషనల్ లోక్ అదాలత్ కోర్టు మానిటరింగ్ సిస్టం ద్వారా వివిధ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి స్పెషల్ లోక అదాలత్, జాతీయ లోక్ అదాలత్ జరిగిన లోటు పాట్లు పరిశీలించడం జరుగుతుందని మరియు అన్ని కేసులు రాజీ ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు మా యొక్క ప్రత్యేక విజ్ఞప్తి ఏమిటంటే మీరందరూ స్పెషల్ లోక్ అదాలత్, జాతీయ లోక్ అదాలత్ లో మీ కేసులని పరిష్కారం చేసుకొనుటకు ఉచితంగా న్యాయ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రజలు మీకు మీరే కేసుల పరిష్కరించుకోవాలన్న తపన మీకు ఉండాలన్నారు.క్రిమినల్ కేసులకు సంబంధించి నిరు పేదలకు ఉచితంగా న్యాయ సేవలు .భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ ప్రకారంగా సాధారణ క్రిమినల్ కేసులను వాదించుకోలేని ముద్దాయిలు ఆర్థిక స్తోమత లేని వారందరికీ రిటైర్డ్ అయిన, ప్యానల్ నాయివాదుల తీసుకోవడం జరిగేదని, దానికి భిన్నంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ ప్రకారం ఆర్థిక స్తోమత లేక కేసులు నడిపించుకోలేని పరిస్థితుల్లో ఉన్న క్రిమినల్ ముద్దాయిల కోసం రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కుని అలాంటి వ్యక్తిల కేసు వాదించడానికి కేసుల నుండి విముక్తి చేయడానికి గౌరవ సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమును ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు.

5నెలల క్రితం పూడ్చిపెట్టిన శవం వెలికితీత

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: 5 నెలల క్రితం పూడ్చి పెట్టిన శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించిన సంఘటన లక్కన పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు లక్కనపల్లి గ్రామానికి చెందిన పామీద గఫార్ సాబ్ కుమార్తె షబానాలను(12) కిందట మదనపల్లి గ్రామంలోని శివాజీ నగర్ లో నివాసం ఉన్న షేక్ జాఫర్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించారు. వీరికి ఒక కుమార్తె అయిషా(8), కుమారుడు అబ్దుల్ (5) సం. గల ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలం వీరి సంసారం బాగానే జరిగింది. హఠాత్తుగా భర్త తాగుడుకు బానిస కావడంతో రోజూ ఇంటికి వచ్చి హింసించేవాడు. అతనికి తోడు వారి కుటుంబ సభ్యులు అదనపు కట్నం తేవాలని వేధించేవారు. ఒకరోజు ఏం జరిగిందో ఏమో గాని మీ అమ్మాయి ఆరోగ్యం సరిలేదు హాస్పిటల్‌కి వెళ్తున్నామని షబానా అమ్మకి శరవాణి ద్వారా తెలియపరచగా అప్పటికే మరణించినట్లు గుర్తించారు. అల్లుడు కుటుంబ సభ్యులే మా అమ్మాయిని హత్య చేసి ఉంటారని షబానా అన్న మహమ్మద్ గౌస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి 5 నెలల కిందట పూడ్చి పెట్టిన శవాన్ని మదనపల్లి, బైరెడ్డిపల్లి పోలీసులు తహ



శీల్దార్ సమక్షంలో శనివారం వెలికి తీసి పలమనేరు ఏరియా హాస్పిటల్ స్పెషల్ టీం డాక్టర్ల ద్వారా పోస్టుమార్టం చేయడం జరిగింది. తహశీల్దార్ కుమారస్వామి, గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి చిన్న సుబ్రహ్మణ్యం, మహిళా పోలీస్ ప్రియా పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ప్రజాశక్తి-పలమనేరు: రూరల్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సంబార్‌పూర్‌లో గత 10 సంవత్సరాలుగా ఏమీ లేని స్థాయి నుంచి సకల సదుపాయాలు కలిగిన పాఠశాలగా చేసి పాఠశాల పురోభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివద్ధికి విశేష కషి చేసిన ముగ్గురు ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ముద్దుక్రిష్ణ, లోకేష్‌లను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు శనివారం ఘనంగా సన్మానించి వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హంసవేణి బాలాజీ నాయుడు, ప్రధానోపాధ్యాయుడు హరి గోవిందయ్య, ఉపాధ్యాయులు గురుమూర్తి, గురునాథ గౌడ్, పాఠశాల ఛైర్మన్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండల తహశీల్దార్‌గా లోకేశ్వర్ రావు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల తహశీల్దార్‌గా లోకేశ్వర్ రావు శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సత్వర సమస్యల పరిష్కారానికి గ్రామ రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని అన్నారు. అలాగే జగనన్న భూ రీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని, ఇప్పటివరకు పూర్తిచేసిన భూ రీ సర్వే వివరాలు తెలియజేయాలని వీఆర్వోలను ఆదేశించారు. ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేస్తున్న హనుమంతు నాయక్ యాదమరికి బదిలీ అయ్యారు.గతంలో శాంతిపురంలో తహశీల్దార్‌గా పని చేసినట్లు ఆయన తెలిపారు.

నేడు అమర్‌నాథ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పలమనేరు: మాజీ మంత్రి ఎన్.అమర్‌నాథ రెడ్డి జన్మదినం సందర్భంగా పలమనేరులో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపనున్నట్లు పలమనేరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్బీసీ కుట్టి, గిరిబాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నుంచి 9.30 గం.లకు ఎటిఎం సర్కల్ కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన కటౌట్‌కు పాలాభిషేకం చేపట్టి జవిలి వీధి మీదుగా పార్టీ కార్యాలయానికి చేరుకోనున్నట్లు, అక్కడ భారీ గజమాలతో ఆయన్ను సత్కరించిన అనంతరం భారీ కేక్ కటింగ్, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయనున్నట్లు తెలిపారు. టిడిపి శ్రేణులు, అమర్ అన్న అభిమానులు అందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

పేదల భూములు చుక్కల భూములా?



రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పేదల భూముల్ని చుక్కల భూమి జాబితా నుంచి తొలగించండి! పేదల భూములు చుక్కల భూముల్లా పెట్టడం వెనకాల పెద్ద మాఫియా పని చేస్తున్నది! రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మధ్యవర్తి దళారీల ఆగడాలని అరికట్టాలి! చిత్తూరు జిల్లా రిజిస్ట్రేషన్‌కు టిడిపి నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. పేదలు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా భూముల్ని కొందరు వైసీపీ నాయకులు వాటిని కబ్జా చేయాలని, స్వాధీనం చేసుకోవాలని, తమ పలుకుబడిని వినియోగించి, పేదల భూములు అనుభవించకుండా, విక్రయించుకోకుండా, బ్యాంకులో పెట్టి లోన్లు తీసుకోకుండా, ఉద్దేశపూర్వకంగానే చుక్కలు భూముల జాబితాలో పెట్టి వివాదాలు సృష్టిస్తున్నారు. దీని వలన నిరుపేదలు ఈ భూమిని బ్యాంకుల్లో తనకా పెట్టి లోన్ తీసుకోలేక, అప్పులు తీసుకోలేక ఇబ్బంది పెడుతున్నారు. తమ భూముల్లో తామే కూలీలుగా పనిచేస్తున్నారు. పైగా గ్రామాల్లో స్థానికంగా ఉన్నటువంటి అధికార పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ చట్టంలోని 22 ఏ సెక్షన్ ను దుర్వినియోగపరిచి, పేదల భూముల్ని ఎన్నో ఏళ్లుగా పేదలు సాగు చేసుకున్న ఒక ఎకరా! అర ఎకరం భూమిని చుక్కల భూము జాబితాలో పెట్టేస్తున్నారు. వీటిని తొలగించుకోవడానికి కోసమని పేదలు మండల కార్యాలయాలు చుట్టూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు ,పైగా ఈ నాయకులే ఇదే పేదలకు మాయ మాటలు చెప్పి మచ్చిక చేసుకుని వారి దగ్గర నుండి డబ్బులు వసూలు, చేసి మీ భూముల్ని చుక్కల జాబితానుల తొలగిస్తామని వీళ్లే వాళ్ళని ఆశ పెట్టి వాళ్ళ దగ్గర నుండి పెద్ద ఎత్తున డబ్బులు గుంజుతున్నారు. పేదల భూముల్ని చుక్కలు జాబితాలో పెట్టడం వెనకాల అధికార పార్టీ నాయకుల యొక్క మాఫియా పెద్ద ఎత్తున పనిచేస్తుంది. కేవలం వ్యవసాయ భూములే కాకుండా ఇంటి పట్టాలు, నివాస స్థలాలు పట్టాలను కూడా చుక్కల భూముల్లో పెట్టి వాటిలో వివాదాలు సృష్టించి పెద్ద ఎత్తున పంచాయతీలు, సెటిల్మెంట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా పంచాయతీ కార్య దర్శులకు, రిజిస్ట్రేషన్ చట్టం పైన అవగాహన లేని వారికి, కనీసం అనుభవంలేని పంచాయతీ కార్యద ర్శులకు, రిజిస్ట్రేషన్ చేసేటువంటి అధికారాన్ని కట్ట బెట్టడం ఈ కుట్రలో భాగమే. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద దళారీల ఆగడాలు అడ్డు, అదుపూ లేకుండా పోతున్నది. వీరి మాయలో పడి పేద ప్రజలు, అమాయకులు వేలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. కొన్ని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో అయితే ఏకంగా వీళ్ళే కార్యాల యాలకు వచ్చి సిస్టమ్స్ పైన కూర్చొని పని చేస్తున్నారు. కావున దళారీల ఆగడాలు అరికట్టాలని, పేదలు అనుభవంలో ఉన్నటువంటి భూముల్ని విచారించి చుక్కల భూమి జాబితా నుండి తొలగించి వారికి ఆ భూములు పైన సంపూర్ణమైనటువంటి హక్కుల్ని కల్పించాలని తెలుగుదేశం పార్టీగా డిమాండ్ చేశారు. జిల్లా రిజిస్ట్రేషన్ అధికారిని కలిసిన వారిలో టిడిపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, కార్పొరేటర్ అశోకన్, క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేశక్, బిసి సెల్ పూతలపట్టు నియోజక వర్గం అధ్యక్షులు ధరణి ప్రకాష్, టిడిపి నాయకులు బాబు పాల్గొన్నారు.

సిఎం పర్యటన విజయవంతం చేయాలి



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఈనెల 4న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటనను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశం హాల్‌లో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ సుధాకర్, డిఆర్‌ఒ యన్.రాజశేఖర్‌తో కలిసి ఈనెల 4 న రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటనలో భాగంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని వారికి కేటాయించిన పనులను ఆదివారం సాయంత్రానికి పూర్తి చేయాలని, అధికారులందరూ సమన్వయంతో పని చేసి విజయ వంతం చేద్దామని, సంబంధిత అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించి ఎటువంటి చిన్న పొరపాట్లకు తావు లేకుండా పని చేయాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈఓప్రభాకర్ రెడ్డి, డిఆర్‌డిఎ, డ్వామాపిడిలు, తులసి, గంగాభవాని, ఆర్ అండ్ బి, పిఆర్ఎస్ఈలు ఉమామహేశ్వర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై రేణిగుంట మండలానికి వెళ్లిన నాగయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, సిబ్బంది శనివారం సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ, ఎంతో నాణ్యమైన విద్యను పిల్లలకు అందజేస్తూ మంచి ఉపాధ్యాయుడుగా పేరు తెచ్చుకున్న నాగయ్యను సన్మానించడం ఎంతో గర్వంగా ఉందని ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్లకు సత్కారం



ప్రజాశక్తి-పలమనేరు: డాక్టర్స్ డేను పురస్కరించుకొని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో డా. రాజారెడ్డి, డా.కదిరప్పలను శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తులసినాథం నాయుడు మాట్లాడుతూ డాక్టర్లు దైవంతో సమానమని కొంత మంది అక్కడక్కడ అత్యాశతో రోగుల్ని పీడించినా చాలామంది దైవసమానులుగా వైద్యం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో యల్లంపల్లి నరేంద్ర, శీతారామయ్య, శివశంకర్ రెడ్డి, సుదర్శనాచారి, గురుమూర్తి, భాస్కరయ్య పాల్గొన్నారు.

అగ్రి టెస్టింగ్ ల్యాబొరేటరీ పరిశీలన

ప్రజాశక్తి-పలమనేరు: నియోజకవర్గ కేంద్రం పలమనేరులోని వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబొరేటరీని శనివారం జిల్లా వ్యవసాయ అధికారి జే మురళీకష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ల్యాబ్ పురోగతి, ప్రారంభోత్సవ పనులపై ఏడిఏ అన్నపూర్ణాదేవిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబొరేటరీకి కావాల్సిన మౌలిక సదుయాలపై చర్చించారు. జులై 8వ తేదీన ప్రభుత్వం ల్యాబొరేటరీ ప్రారంభోత్సవ తేదీని ప్రకటించడంతో త్వరగా ల్యాబ్ ఏర్పాటు పనులను పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ పుంగనూరు శివకుమార్, ఏఓ సంధ్య, ఏఈఓలు జానెన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన దుర్యోధన వధ



ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసిన శ్రీద్రౌపదీ, ధర్మరాజులస్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం దుర్యోధన వధ ఘట్టం అట్టహాసంగా జరిగింది. ఉదయం ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేపట్టి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. మధ్యాహ్నం భాగవతారిణి, రెడ్డెమ్మ హరికథా కాలక్షేపాన్ని కనులకు కట్టినట్లు ఆలపించారు. సాయంత్రం శ్రీవేంకటేశ్వర నాటక కళామండలి ఆధ్వర్యంలో దుర్యోధన వధ ఘట్టాన్ని ప్రదర్శించారు. దుర్యోధనుని భీమసేనుడు గంగమడుగు నుండి తీసుకొచ్చే ఘట్టం చూపరులను విశేషంగా ఆకట్టుకొంది. దుర్యోధన పాత్రధారుడు ఆలపించిన పద్యాలు పలువురిని కంటతడిపెట్టించింది. దుర్యోధన వధ ఉభయదారులుగా తూర్పు వీధివారు వ్యవహరించారు. అలాగే 2003లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆలయ ఆవరణంలో వెయ్యిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేడు అగ్ని గుండప్రవేశం ఉంటుందని ఆలయ అధ్యక్షుడు సోమనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కులున్న భక్తులు అగ్ని గుండ ప్రవేశానికి రూ.400లు చెల్లించి కంకణం దరించాలన్నారు. మహిళలకు అగ్ని గుండ ప్రవేశం లేదని, మొక్కులున్న మహిళలు కంకణాలు ధరించి అగ్నిగుండం చుట్టూ ప్రదక్షణ చేసి మొక్కులు తీర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హరిబాబు, శివప్రకాష్, బాబురెడ్డి, క్రిష్ణయ్య పాల్గొన్నారు.

వీఆర్ఏల శ్రమదానం



ప్రజాశక్తి-యాదమరి: స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఏలు శ్రమదానం చేసినట్లు తహశీల్దార్ హనుమంతయ్య తెలిపారు. శని వారం మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయావరణంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలను శుభ్రపరచి పారిశుద్ధ పనులు చేపట్టారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ కార్యాలయం చుట్టూ పాముల బెడద ఉండటంతో పిచ్చి మొక్కలను తొలగించి మట్టితో గుంతలను పూడ్చి, కార్యాలయానికి వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా కూర్చునేందుకు బండలు ఏర్పాటు చేసి పరిశుభ్ర వాతావరణం, తాగునీరు ఎల్లప్పుడూ ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం తనిఖీ

ప్రజాశక్తి-యాదమరి: చిత్తూరు జిల్లా నూతన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణిగా నియమితులైన డాక్టర్ ప్రభావతి శనివారం యాదమరి మండలం జంగాలపల్లి గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంతమంది రోగులు వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారన్న వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో యాదమరి వైద్యాధికారి అనిల్ కుమార్ నాయక్, ఆప్తమాలజిస్ట్ శ్రీవాణి, సిహెచ్ఓ లక్ష్మీనారాయణ, మేల్ హెల్త్ అసిస్టెంట్ సురేందర్‌నాథ్ రెడ్డి, డిఇఓ శిరీష తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు: ఎస్పీ



చిత్తూరు అర్బన్: ఈనెల 4వ తేదీన జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి తెలిపారు. శనివారం చిత్తూరు జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో బహిరంగ సభ ఏర్పాట్లను, ట్రైనింగ్ సెంటర్ ఆవరణలో హెలిప్యాడ్ స్థలాన్ని, విఐపిల, ప్రజల వాహన పార్కింగ్ స్థలాల్ని పరిశీలించారు. చిత్తూరు పట్టణానికి మొదటిసారిగా ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున జనాలు వస్తారనే ఆలోచనతో భద్రత, ట్రాఫిక్ తదితర అంశాలలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిఎం కాన్వాయ్‌కి సంబంధించిన రూట్ మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, హెలిప్యాడ్ నిర్మాణం చుట్టూ బ్యారికేడ్ల ఏర్పాట్లు, ముఖ్యమంత్రి ప్రసంగించే సభా వేదిక, డయాస్ నిర్మాణం, ప్రజలు లోపలకి వచ్చే/పోయే మార్గములు, వాహనాల పార్కింగ్ స్థలాల వద్ద బందోబస్తు, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. మీటింగ్ ప్లేస్ గ్రౌండ్ చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటుచేయాలని, అధికారులు, ముఖ్య నాయకుల వాహనాలకు, ఇతరుల వాహనాలనకు పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీ నిధుల దారి మళ్లింపు దారుణం



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు నీరుగా గార్చడమే కాకుండా నిధులు దారి మళ్లించడం సరికాదంటూ తెలుగుదేశం ఎస్సీ సెల్ విభాగం నేతృత్వంలో శనివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఫీటర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు ఇనోవాకార్లు, సబ్సిడీ ఋణాలు మంజురు చేస్తే వైకాపా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం కేటాయిచిన నిధులు నవరత్నాలకు మళ్లించడం దళితులను మోసం చేయడమేనన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు మంజురు చేయకుండా నిర్వాయం చేశారన్నారు. రానున్న 2014 ఎన్నికల్లో జగన్‌మోహ్మన్‌రెడ్డికి దళితులు, మైనార్టీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్న జగన్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలకు చమగీతం పాడుతారని టిఎన్ఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్షులు ప్రభుతేజా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-సోమల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సామాజిక పింఛన్లను మండలంలో శనివారం వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలో సర్పంచ్ భాషా మసూద్ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో వద్దాప్య, వితంతు, వికలాంగ పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాషా మసూద్ మాట్లాడుతూ ఒకటవ తేదీ రాగానే వికలాంగులకు సామాజిక పింఛన్లను వాలంటీర్ల ద్వారా ప్రభుత్వం నేరుగా ఇంటికే వెళ్లి అందించే విధంగా చర్యలు చేపట్టి, ఎలాంటి అవకతవకలు లేకుండా పింఛనుదారులకు నగదు చేర్చడం జరుగుతుందన్నారు. దీంతో అవ్వ, తాత, వికలాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, నాగేంద్ర, పింఛను లబ్ధిదారులు పాల్గొన్నారు.

24 గంటలు రోగులకు అందుబాటులో

'ఇందిరా' హాస్పిటల్



ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: 24 గంటలు ఎమర్జెన్సీ, డయాబెటిక్ రోగులకు చిత్తూరు గాంధీ రోడ్డులోని ఇందిరా హాస్పిటల్ అందుబాటులో ఉంటోంది. డయాబెటిక్ రోగుల కోసం చిత్తూరు అనుభవం కలిగిన వైద్యులచే వైద్యం అందిస్తున్నారు. డాక్టర్ లివిజ జనరల్ ఫిజిషన్ అండ్ డయాబెటాలజిస్ట్ ఎస్ఆర్ అపోలో చిత్తూరు, డాక్టర్ జి.సురేష్ జనరల్ ఫిజిషియన్ అండ్ ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ నిపుణులు 24/7 అందుబాటులో ఉంటారు. చిత్తూరు నగరంతో పాటు పరిసర మండలాల్లోని డయాబెటిక్ పెషెంట్లు, ఎమర్జెన్సీ సేవల కోసం ఇందిరా ఆసుపత్రిని ఆశ్రయించవచ్చు. ఇందిరా ఆసుపత్రిలో **సదుపాయాలు**

1. ఘుగర్‌వ్యాధి, రక్తపోటు (బిపి) థైరాయిడ్
2. జ్వరం (మలేరియ, డెంగ్యూ, టైఫాయిడ్, కోవిడ్)
3. పాయిజనింగ్ కేసులు, పాముకాటు, తేలుకాటు, కుక్కకాటు.
4. బర్న్స్, వడదెబ్బ, అలసట/ నీరసం
5. అన్ని రకాల గుండె సంబంధిత వ్యాధులు (ఛాతినొప్పి గుండెపోటు, గుండె దడ, హార్ట్ ఫెయిల్యూర్)
6. అన్ని రకాల కాలేయం, కడుపు, ప్లీహం, ప్రేగు సంబంధిత వ్యాధులు
7. తలనొప్పి (మైగ్రెయిన్) పక్షవాతం, తల తిరగడం, మూర్ఛవ్యాధి, నరాల బలహీనత, స్పృహ కోల్పోవటం, అరికాళ్ల మంటలు.
8. దీర్ఘకాలిక నొప్పులు (ఆర్థ్రైటిస్, మెడనొప్పి, నడుం నొప్పి, స్పాండైలోసిస్)
9. రక్తహీనత, కామెర్లు, బ్లడ్‌ట్రాన్స్ ఫ్యూషన్
10. అన్ని రకాల చిన్నిపిల్లల జబ్బులు చూడబడును.
11. ఓబిజి కేసులు (పిసిఒడి, అధిక రక్తస్రావం, గర్భకోశ ఇన్ఫెక్షన్, గర్భపరీక్షలు)
12. చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్స్

నైపుణ్యం కలిగిన డాక్టర్లతో మెరుగైన వైద్యం

బాబు నర్సింగ్ హోమ్



బాబు నర్సింగ్ హోమ్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా కేంద్రమైన చిత్తూరులోని కొంగారెడ్డిపల్లి నలందానగర్‌లో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన బాబు నర్సింగ్ హోమ్ చిత్తూరు, పరిసర ప్రాంతాల్లోని రోగులకు నైపుణ్యం కలిగిన డాక్టర్లతో అత్యాధునిక వైద్యం అందిస్తూ ఆదరణ పొందుతోంది. ప్రతి నెలా రెండో శుక్రవారం ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్ని బాబు నర్సింగ్ హోమ్‌లో నిర్వహిస్తూ పిల్లల కోసం తపిస్తున్న వారికి ఉచితంగా వైద్యం, సలహాలు, సూచనలు ఇస్తున్నారు. అంతేకాకుండా పిల్లలు లేని వారికి ఇన్‌ఫెర్టిలిటీ అనే చికిత్సను తమ ఫెర్టలిస్‌లను సంప్రదించే అవకాశం ఉందన్నారు. చాలా కాలంపాటు గర్భం దాల్చకపోడం, పలుమార్లు గర్భస్రావం సంభవించడం, ఐయుఐ, ఐవిఎఫ్ వైఫల్యాలు, రిపోర్టులు సాధారణంగా ఉన్నప్పటికీ పిల్లలు పుట్టకపోవడం, వీర్యం కౌంట్ తక్కువగా ఉండటం, వీర్యం కౌంట్ లేకపోవడం, పిసిఓఎస్ సమస్యలు, ఫోలోపియన్ ట్యూబ్ మూసుకుపోవడం, ఎండోమెంట్రియోసిస్, గర్భాశయంలో ఫైబ్రాయిడ్‌లు వంటి సమస్యల పరిష్కారం కోసం అపాయింట్‌మెంట్ కోసం 97056 00597, 94909 19979, 90322 60744 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

పిల్లలు లేనివారికి ట్యూబుల పరీక్ష, గర్భసంచిలో లోపాలు సవరించుట, తొలగించుట. అండాశయంలో తిత్తులు తొలగించుట, పిత్తాశయంలో రాళ్ళు తొలగించుట, అపెండిక్స్, అతుకులు తొలగించుట, పిల్లలు లేకుండా శస్త్రచికిత్స వంటివి ఆపరేటివ్ లేపిస్రోపి, హైస్ట్రోకోపి వంటి అధునిక పద్ధతులలో నిపుణులైన వైద్యులచే కుట్లులేకుండా శస్త్ర చికిత్స చేస్తున్నారు.

24 గంటలు అందుబాటులో

మనోరమ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరులో మొట్టమొదటిసారిగా 24 గంటలు అందుబాటులో సుందరయ్య వీధి, శబరి కాంప్లెక్స్ ఎదురుగా మనోరమ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశారు. డాక్టర్ కె.నోబుల్‌రావు ఎంబిబిఎస్. ఎండి జనరల్ మెడిసిన్ (రూయా) ఎక్స్ రెసిడెంట్, ఎయిమ్స్, న్యూఢిల్లీ నేషనల్ డ్రగ్ డిపిండెంట్స్ అండ్ ట్రీటిమెంట్ సెంటర్ ఉత్తరప్రదేశ్‌లో అనుభవం గడించి అత్యాధునిక వైద్యం అందించేందుకు ప్రస్తుతం చిత్తూరులో నూతన హాస్పిటల్‌ను ప్రారంభించారు. 24గంటల అందుబాటులో చిత్తూరు, పరిసర ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం మనోరమ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి తీసుకొచ్చింది. 20 బెడ్లు ఐసియు సౌకర్యం మనోరమ ప్రత్యేకత ముందుగా అపాయింట్‌మెంట్ కోసం 08572-350039, 9652941867 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

'మనోరమ' హాస్పిటల్‌లో సేవలు

బిపి, షుగర్, థైరాయిడ్ సమస్యలు, శ్వాస, గుండె, కిడ్నీ, జీర్ణకోశ వ్యాధులు, నరాలు (పెరాలసిస్ మూర్ఛ వ్యాధి) సంబంధిత సమస్యలు. కోవిడ్-19 (కరోనా) తలనొప్పి (మైగ్రేన్), టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, దగ్గు, జలుబు, గళ్ళ, వాంతులు, విరేచ నాలు, అలెర్జీలు చూడబడును. మోకాలు, కీళ్లనొప్పులు, సయాటికా, కండరాల నొప్పులు, బోన్ ఫ్రాక్చర్, నరాల నొప్పులు, నరాల బలహీ నత, కంటి సమస్యలకు ప్రత్యేక వైద్యం. చెవి, ముక్కు, గొంతు సమస్యలకు చికిత్స, మానసిక సమస్యలకు ప్రత్యేకచికిత్స చేయబడును. కడుపులో పుండ్లుకు ఎండోస్కోపి చేయబడును. పచ్చకామెర్లు, గ్యా గ్రీన్, కాళ్ళపుండ్ల మొలలు, ఫిస్టులా, ఫిజ్జర్స్, అపిడిక్స్, థైరాయిడ్, పిత్తాశయంలో రాళ్ళు, కీడ్నిలో రాళ్ళు, నరములు ఉబ్బుట, డయాబెటిక్ అల్సర్, వరి బీజం అండ్ ఫైమోసిస్, రోమ్ములో నొప్పి, గడ్డ లు, హెర్నియా, ఒంటి మీద వాపులు, సెల్యూలైటీస్ వంటి వాటికి ఆపరేషన్లు చేయబడును. ఇతర అన్నిరకాల సమస్యలకు మనోరమ ఆసుత్రిలో అత్యాధునిక వైద్యం అనుభవం కలిగిన వైద్యులతో వైద్యం అందించడం ప్రత్యేకత.

వసతులు..

కంప్యూటరైజ్డ్ హైక్వాలిటీ ల్యాబ్, షుగర్ కొలెస్ట్రాల్, థైరాయిడ్, మలేరియా, డెంగ్యూ, టెఫాయిడ్, గుండె, కిడ్నీ, లివర్‌కు సంబంధించి అన్ని రకాల మూత్ర, రక్త పరీక్షలు చేయబడును.

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

పాదయాత్రలో సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20 తేది నుంచి సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు శనివారం పాల్గొని పోలవరం నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితులకు అండగా పోరుకేక పాదయాత్ర 12 వ రోజు ఏలూరులో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావుతో కలిసి 12 కిలోమీటర్లు నడిచారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునరావసం, పరిహారం చెల్లించాలని, గోదావరి వరదల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని, గతేడాది వరదల్లో నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలనే ప్రధాన డిమాండ్ల సాధనకు పాద యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాదయాత్రలో యువత, మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొంటున్నట్లు తెలిపారు.

3న గ్రీవెన్స్ డే రద్దు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్ : ఈనెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లలో అధికారులందరూ నిమగ్నమై ఉన్నందున ఈనెల 3న జరుగు గ్రీవెన్స్ డేను రద్దు చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులందరూ గమనించి దూర ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం నిమిత్తం అర్జీలు ఇచ్చేందుకు జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

జనం గుండెలో జగన్ జపం

డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి-కార్వేటినగరం: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో జనం జగనన్న జపమే చేస్తున్నారని రాష్ట్ర డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శనివారం ఎంఎం విలాసం సచివాలయం పరిధిలో సర్పంచ్ పవన్ కుమార్, ఎంపీపీ లతబాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు ఆధ్వర్యంలో మునిరెడ్డి కండ్రిగ, గుండుగాని దళితవాడ, మర్రిమాను ఇండ్లు, కనకమ్మ కండ్రిగ గ్రామాల్లో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం అందించని సంక్షేమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించడంతో ఏ గ్రామానికి వెళ్లినా లబ్దిదారులు జగన్ జగన్ అంటూ జగనన్నను గుండెల్లో దాచుకుని జగనన్న జపం చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని అభివద్ధి పనులను జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్నారని, పేదలకు ఆర్థికంగా అండగా నిలవడానికి విద్య, ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని అన్నారు. చంద్రబాబు ఎప్పుడూ ఇలాంటి సంక్షేమ పథకాలు అందించిన దాఖలాలు లేవని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి, వైస్ ఎంపీపీ మణెమ్మ, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ దేశమ్మ, చందురాజు, మాజీ సర్పంచ్ దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గల్లా వారి పల్లెలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. వైద్యాధికారిణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బంది మాట్లాడుతూ కుష్టు వ్యాధి అనేది భయంకరమైన వ్యాధి కాదని, తగిన సలహాలు, సూచనలు, మందులు వాడటంతో నయం చేసుకోవచ్చని తెలిపారు. ఎంపీహెచ్ఈఓ కుమార వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పి శేష కుమార్, ఏఎన్ఎం హిమబిందు పాల్గొన్నారు.